

# మనం

## నల్లగొండ

### సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం | 21 | జనవరి | 2023 | పేజీలు : 4




# అర్హులందరికీ ఓటర్ కార్డు ఉండాలి

## ఎన్నికల అధికారి

**సూర్యాపేట జనవరి 20 మనం న్యూస్:** అర్హులందరికి ఎన్నికల సమయం వరకు ఓటర్ కార్డు ఉండాలని, అందుకు తగు చర్యల ను అధికారులు తీసుకోవాలని ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ అన్నారు. శుక్రవారం హైదారాబాద్ నుండి సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి రవికిరణ్‌తో కలిసి జిల్లా కలెక్టర్‌లతో జాతీయ ఓటర్ దినోత్సవం పిఎస్ఈ ఎంట్రి ధృవీకరణ, ఓటర్ ఎపిక్ కార్డుల జారీ, ఓటర్ ఐడి తో ఆధార్ అనుసంధానం ప్రక్రియ పై వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 25న జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, అందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. 80 సంవత్సరాలు పైబడిన ఓటర్‌లను, నూతన ఓటర్‌లను సన్మానించుకోవాలన్నారు. స్థానిక కేబుల్ చానెళ్లలో, సినిమా థియోటర్‌లలో ఎన్నికల కమీషన్ అందజేసే ఓటర్ పాటను ప్రదర్శించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 35వేల పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న 12 లక్షల పిఎస్ఈ ఎంట్రీలను బూత్ స్థాయి అధికారులు వందశాతం రాబోయే 15 రోజులలో ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కలెక్టర్ హేమంత్ కేశవ్ మాట్లాడుతూ...... జిల్లాలో పిఎస్ఈ ఎంట్రీ పరిష్కారం కోసం 100శాతం ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని, ఆధార్‌లింక్ 89శాతం పూర్తి చేశామని, అదేవిధంగా ఓటర్ కార్డులను పోస్టల్ ద్వారా పంపిణి చేయడం జరుగుతుందని, జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలను సూచనల మేరకు ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ ఎస్ మోహన్‌రావు, ఆర్డీఓ రాజేంద్ర కూమార్, వెంకారెడ్డి కిషోర్ కూమార్, ఎలక్షన్ సిబ్బంది పద్మారావు,




వాసు తదితరులు పాల్గోన్నారు.

**జాతరలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి: కలెక్టర్**

వచ్చే నెల 5 నుండి 9 వరకు జరగబోయే దురాజ్ పల్లి పెద్దగట్టు జాతరలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాల ని కలెక్టర్ హేమంత్ కేశవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పెద్దగట్టు జాతర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... జాతరకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని, వారికి అన్ని వసతులను కల్పించాలని సూచించారు. మంచినీరు, పరిసరాలను ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయాలని, దుకాణాల ఏర్పాట్లు, ఎగ్జిబిషన్, పార్క్, భక్తులకు రాకపోకలకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాజేంద్ర కూమార్, డీఎస్పీలు, నాగభూషణం, వెంకటేశ్వర్‌రెడ్డి, రవి, చివ్వెంల తహసిల్దార్ రంగరావు, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డి, ఎస్ఐలు తదితరులు పాల్గోన్నారు

# దేశ ప్రజా వ్యతిరేక పరిపాలనను గద్దె దించాలి

## శాసనమండలి ఛైర్మన్ సుఖేందర్ రెడ్డి

### .....ప్రజా సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి ఆమోఘం.



**నల్గొండ జనవరి 20(మనం న్యూస్):** దేశ ప్రజా వ్యతిరేక పరిపాలనను గద్దె దించి గవర్నర్ గౌరవాన్ని కాపాడుకోవాలని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలోశుక్రవారం మీడియాతో మాట్లాడారు. ఖమ్మం బహిరంగ సభ సెక్యులర్ వాదం ఏకీకరణకు ఉపయోగపడిందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. దేశంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలు, మతాల మధ్య చిచ్చునుపూర్తి స్థాయిలో ఆరికట్టేందుకు ఐకమత్యాన్ని చాటేందకు సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అధికారంలోకిరావడానికి దురుద్దేశంతో భాజపా విమర్శలు చేయడం భావ్యం కాదన్నారు. మోదీ ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలనుప్రైవేటీకరణ చేసి ప్రజా ధనాన్ని సోమ్ము చేసుకునేందుకు ప్రయత్నం చేయడం ఎంతవరకు సమంజసమన్నారు.నిజాం ప్రభుత్వ హయంలో తెలంగాణలో పలు అభివృద్ధి పనులు చేయడం జరిగిందని సీఎం కేసీఆర్ సహకరిస్తేతప్పు ఏముందన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సీఎం కేసీఆర్ ప్రభుత్వంపై లేనిపోని మాటలు మాట్లాడుతూ.. కించపరిచే విధంగా వ్యవరించడం తగదన్నారు. ఫిబ్రవరి నెలలో అసెంబ్లీ రద్దు చేస్తారంటూ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల్లో ఎలాంటి నిజం లేదన్నారు. జనవరి 31 వరకు పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తారని....మార్చిలోపు తెలంగాణ బడ్జెట్ సమావేశాలు జరుగుతాయన్నారు. అన్నీ వర్గాల ప్రజల సంక్షేమం కోసంసీఎం కేసీఆర్ కృషి ఆమోఘమన్నారు.

# ఫిర్యాదు దారులతో సాదరంగా ప్రవర్తించాలి: ఎస్పీ





**సూర్యాపేట జనవరి 20 మనం ప్రతినిధి:** పోలీస్ స్టేషన్‌కు వచ్చే పిర్యాధు దారులతో పోలీస్ సిబ్బంది సాదరంగా ఉండి వారికి భరోసా కల్పించాలని, రిసెప్షన్ సిబ్బంది అత్యంత జాగ్రత్తగా ఉండి పని చేయాలని ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... పెండింగ్‌లో ఉన్న కేసులు త్వరితగతిన పరిష్కరించాలని, పరస్పరం సమన్వయంతో అప్రమత్తంగా పని చేయడం వలన విధుల్లో ఒత్తిడి అనేది తగ్గుతుందన్నారు. సిబ్బంది వారి పనిని సక్రమంగా నిర్వర్తిస్తే మంచి గుర్తింపు లభిస్తుందని పేర్కోన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంటలిజెన్స్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అసాంఘిక కార్యక్రమాలు జరుగుకుండా ముందస్తు సమాచారంతో నిరోధించవచ్చునని తెలిపారు. ప్రజల కు సామాజిక, చట్టాలు, పోలీస్ భద్రత పై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు నాగభూషణం, వెంకటేశ్వర్ రెడ్డి, డిసిఆర్‌బి డిఎస్పీ రవి, ఎఓ సురేష్, స్పెషల్ బ్రాంచ్‌ఇన్‌స్‌పెక్టర్ రాజశేఖర్, శ్రీనివాస్, నర్సింహ, శివశంకర్, ఆంజనేయులు, పిఎండి ప్రసాద్, రామలింగరెడ్డి, సెక్షన్ సూపరిండెంట్ శ్రీకాంత్, తదితరులు పాల్గోన్నారు.

# ముస్లింల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వం

## ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ, జనవరి 20 మనం న్యూస్:** ముస్లింల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని స్థానిక శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.కోదాడ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు తమ్మర బండపాలెం గ్రామంలో సిడిపి నిధులతో 5 లక్షల రూపాయలు ముస్లిం కబరిస్థాన్ అభివృద్ధి పనులకు స్థానిక శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ శుక్రవారం శంకుస్థాపన చేసినారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ముస్లింల అభివృద్ధికి కట్టుబడి వారి మసీదులకు,ఈద్గాలకు కబరిస్తాన్‌లకు నిధులు ప్రకటించి ముస్లింల అభివృద్ధికి కృషి చేస్తున్నారు అని తెలిపారు.గత ప్రభుత్వాల పాలకులు ముస్లింలను కేవలం ఓట్ల కోరకే వాడుకోని వారి అభివృద్ధిని తుంగలో తోక్కిన సంగతి ప్రతి ఒక్కరికి తెలిసిందని ఈ సందర్భంగా గుర్తు చేసినారు.రాబోయే రోజులలో తెలంగాణ రాష్ట్రంలో ముస్లింల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తోడుండి ఎంతో కృషి చేస్తుందని తెలిపారు.అనంతరం ముస్లిం మత పెద్దలు,మసీదు కమిటీ సభ్యులు,ముస్లిం యూత్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ సామినేని నరేష్,టీఆర్ఎస్ 3వ వార్డు అధ్యక్షులు,దేవాలయ కమిటీ అధ్యక్షులు కనగాల శ్రీధర్,3వ వార్డు ఇంచార్జి కోదాటి కృష్ణయ్య,కాంగ్రెస్ నాయకులు కనగాల రాధాకృష్ణ,మైనార్టీ నాయకులు సదర్ సోందుమియా,బడేమియా,సోందు,జాని,సలీం,మున్సిపల్ వైస్ ఛైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్,మున్సిపల్ కౌన్సిలర్లు షేక్ షఫి,సాధిక్,మదార్,పద్మజ,ఖదీర్,టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు,ఈర్ల రోజారమణి,గ్రంధాలయ ఛైర్మన్ రహీం వంశీనాని,బత్తుల ఉపేందర్,వంటిపులి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి

**సూర్యాపేట టౌన్ జనవరి 20 మనం న్యూస్:** యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రీడలపై మక్కువ పెంచుకోవాలని శ్రేయోభిలాషి ట్రస్ట్ జిల్లా కో ఆర్డీనేటర్ పుప్పాల లక్ష్మీకాంతయ్య అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... జిల్లాలోని 177 మంది ప్రధానోపాధ్యాయులు కలిసి క్రీడాకారులకు క్రీడా సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. కుడకుడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రికెట్ కిట్లు పంపిణీ చేశామని, దీంతో పాటుగా మహిళలకు కుట్టు మిషన్, బ్యూటీషన్ కోర్సులలో శిక్షణ అందించి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. గమ ట్రస్టు ఫౌండర్ జగత్ విష్ణు ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షల పట్ల భయాన్ని తరిమివేసేలా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట మేకల సైదులు, తదితరులు ఉన్నారు.

## ధర్నా కరపత్రం ఆవిష్కరణ

**సూర్యాపేట టౌన్ జనవరి 20 మనం న్యూస్:** తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం సంఘం ఆధ్వర్యంలో వచ్చే నెల 6న ఢిల్లీలోని జంతర్ మంతర్ నందు నిర్వహించే ధర్నా కార్యక్రమ కరపత్రాన్ని శుక్రవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల నాగేందర్ మాదిగ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, వేధింపుల విషయంలో వారికి రక్షణ కల్పించేందుకు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా అవినీతి అక్రమాలు, అవినీతి, భూకబ్జాలపై వార్తలను ప్రచురిస్తున్న వర్కింగ్ విలేకరులపై దాడులు నిత్యకృత్యమయ్యాయని, ఇలాంటి దాడులను చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నందిపాటి సైదులు, బిక్షం, శంకర్, వెంకయ్య, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరపెట్టె మహాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

**తిరుమలగిరి జనవరి 20 మనం న్యూస్:** మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో దేవరపెట్టె మహాయాత్ర పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు పయ్యమ్మల



వెంకన్న, కార్యదర్శి గొగుల్ల కొండల్, కార్యవర్గ సభ్యులు, యాదవ సంఘం నాయకులు కడెం మల్లయ్య, పణికేర యాదగిరి, చిలుకల లింగయ్య, కడెం లింగయ్య, మల్లయ్య, నగేష్, కిరణ్, కోటిలింగం, శ్యాం, తదితరులు పాల్గొన్నారు.

## శుభస్య శీఘ్రం నూతన ధారావాహిక ప్రారంభం

**సూర్యాపేట టౌన్ జనవరి 20 మనం న్యూస్:** ఈ నెల 23 నుండి ప్రతిరోజు రాత్రి 7 గంటలకు జీతెలుగులో శుభస్య శీఘ్రం నూతన ధారావాహిక ప్రారంభం కానున్నట్లు ధారావాహిక బృందం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సంద ర్భంగా సీరియల్ ఆర్థిక అసమానతలు, ఆత్మాభిమానం మధ్య జరిగే సున్నితమైన కథనంతో ప్రేక్షకులకు నచ్చే అన్ని రకాల ఎలిమెంట్స్‌తో ఉంటుందని




పేర్కొన్నారు. ఒక మధ్య తరగతి తల్లికి అండగా ఉండే కూతురు తన కుటుంబాన్ని వచ్చే ఆపదల నుండి ఏ విధంగా రక్షించుకుంటుందనే ఆసక్తిని ప్రేక్షకులకు కల్పించే కథాంశంతో తెరకెక్కిన కథ అని తెలిపారు. అనంతరం రెండు వేరు వేరు మనసుల మధ్య ప్రేమకథ ఎలా మొదలు కాబడుతుందో తెలియజేసే ధారావాహికని, మహేష్, కృష్ణప్రియల ప్రధాన పాత్రలతో ఎంతో వైవిధ్యంగా నడుస్తుందని తెలిపారు. ఈ సీరియల్‌ను ప్రేక్షకులు ఆదరించాలని బృందం కోరింది.

## నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలి: కోటా చలం

**సూర్యాపేట టౌన్ జనవరి 20 మనం న్యూస్:** జిల్లాలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రయివేటు పారామెడికల్ కాళాశాలలో ఇంటర్ పూర్తి చేసుకుని ఆపైన అర్హతలతో ఉండి ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుండి 2 సంవత్సరాల డిప్లమా కోర్సులు డిఎంఎల్‌టి, ఎక్స్‌రేటెక్నీషన్, అప్తమాలజీ, హెల్త్ అసిస్టెంట్, థియేటర్ టెక్నీషియన్, స్టైరిలైజేషన్, అనస్థీసియా, ఈసిరిజి వంటి వాటికి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖధికారి కోటా చలం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27 వరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు.

## పాఠశాలకు ఆట వస్తువుల పంపిణీ

**తిరుమలగిరి జనవరి 20 మనం న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొండ గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థులు బేతు ప్రవీణ్, చుంచు మధులు తాము విద్యనభ్యసించిన పాఠశాలకు రూ. 5వేల విలువగల ఆట వస్తువులు శుక్రవారం విద్యార్థులకు



అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఉన్న ఊరును విద్య నేర్పిన గురువులను పాఠశాలను ఎప్పటికి మరవరాదని అన్నారు. అనంతరం 7వ తరగతి విద్యార్థి పోతురాజు మనోజ్ ప్రతిభను గుర్తించి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం దారవత్ వెంకటి, ఉపాధ్యాయులు రూబిన, వాసుదేవా, మూర్తి, సైదులు, రహీం, వెంకన్న, పాల్గొన్నారు.

# టిపియుఎస్ నూతన డైరీ ఆవిష్కరణ

**సూర్యాపేట జనవరి 20 మనం ప్రతినిధి:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నూతన డైరీని జడ్పీ చైర్ పర్సన్ గుజ్జా దీపికా జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలో శుక్రవారం ఆ సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాలను ప్రభుత్వం ఆదరిస్తు, నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తుందని తెలిపారు. దీంతో పాటు విద్యార్థులకు ఉచిత ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు, మెరుగైన మౌళిక వసతులు కల్పిస్తు ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందిస్తుందని పేర్కొన్నారు. ప్రజలు తమ పిల్లలను సర్కారు పాఠశాలలో చేర్పించాలని కోరారు. విద్యార్థులకు పాఠాలతోపాటు జీవన విలువలను నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈఓ సురేష్, టిపియుఎస్ జిల్లా అధ్యక్షురాలు పర్వతం సంధ్యరాణి, ప్రధాన కార్యదర్శి యామ రమేష్, నాయకులు బెల్లంకొండ



రాంమ్మూర్తి, హరీ ప్రసాధ్, బ్రహ్మచారి, ప్రభాకర్, శ్రీనివాస్, శేఖర్, శ్రీనివాస చారీ, జితేందర్‌రెడ్డి, సతీష్, లలితకుమారి, రజనీ, సువర్ణ లక్ష్మీ, కార్తిక్, రేణుక, శ్రీదేవి, వెంకట్, లింగయ్య, శ్రీదర్, శ్రీనివాస్, సంతోష్‌కుమార్, నవీన్, సాయికుమార్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల బాలుర మైనార్టీ పాఠశాలలో దరఖాస్తుల స్వీకరణ

**తుంగతుర్తి జనవరి 20 మనం న్యూస్:** మండల కేంద్రంలోని గురుకుల మైనార్టీ బాలుర పాఠశాలలో 5వ నుండి ఇంటర్ మీడియట్ ప్రథమ సంవత్సరం సిఈసి, ఎంఈసి,లలో ప్రవేశాలకు ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ ఉమా శుక్రవారం తెలిపారు. మండల కేంద్రానికి చెందిన ముస్లీం మత పెద్దలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పేద ముస్లీం మైనార్టీ పిల్లలు అన్ని రంగాలలో రాణిస్తు విద్యనభ్యసించడానికి ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్రంలో 204 మైనార్టీ పాఠశాలల ను ఏర్పాటు చేశారని దీనిని మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 23-24 సంవత్సారానికి గాను ప్రవేశాల కొరకు స్థానిక మసీద్‌లలో తెలియ జేస్తు తమ వంతుగా సహాయం అందజేస్తామని ముఖ్తి అహ్మద్ అబ్దుల్ వలహీ అన్నారు. పాఠశాలలో అన్ని వసతులతో కూడిన



మంచి భోజనం, ప్రణాళిక బద్ధంగా తరగతులు, కార్పోరేట్ స్థాయి విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. పిల్లలకు ఉచితంగా పుస్తకాలు, దుస్తులు, షూస్‌లను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గత సంవత్సరంలో మెరుగైన ఫలితాలను పొందటం జరిగిందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఉపాధ్యాయుడు కృష్ణ, ముస్లీం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# లేగ దూడల పంపిణీ



**తిరుమలగిరి జనవరి 20 మనం న్యూస్:** మండల పరిధిలో వెలిశాల గ్రామంలో 10 మంది రైతులకు శ్రీ పోతన గోశాల ఆధ్వర్యంలో 20 లేగ దూడలను రాష్ట్ర గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ చేతుల మీదుగా శుక్రవారం రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... దేశ, రాష్ట్రానికి రైతులే వెన్నుముక అని వ్యవసాయ రంగాన్ని ఆదుకోవడ ం రైతులకు భరోసా కల్పించడం ప్రభుత్వం చేయాల్సిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. రైతులు గోవులను పెంచడం వలన వాటి నుండి పేడ మూత్రం ద్వారా సేంద్రియ పద్ధతిలో పంటలు పండించి అధిక దిగుబడిని పొందవచ్చునని రసాయన ఎరువులు వాడటం వలన భూమి సారం దెబ్బతింటుందని అన్నారు. భవిష్యత్ తరాలకు విషపూరితమైన నేలను అందించినవారమవుతామని తెలిపారు. ఉమ్మడి జనగామ, నల్లగొండ, ఖమ్మం, రాష్ట్రంలో అనేక చోట్ల రైతులకు ఉచితంగా దూడల పంపిణీ చేస్తున్నామని, ఎరికైన పెంచుకోవాలనే ఆసక్తి ఉన్న అన్నదాతలకు ఉచితంగా అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోశాల రాష్ట్ర ఫెడరేషన్ సభ్యులు కమలేకన అరవింద్, సూపరిండెంట్ దుర్గం రోజ, ఎడుకొండరాం, మల్లయ్య, దేవేందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు పరిశీలించిన ఎంపీడీవో

**తిరుమలగిరి, జనవరి20(మనం న్యూస్):** మండలంలోని తొండ గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీడీవో ఉమేష్‌చారి శుక్రవారం పరిశీలించారు. వరుసలో ఉన్న ప్రతి ఒక్కరిని స్క్రీనింగ్ చేయవలసినదిగా ఆదేశించారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాకూబ్‌రెడ్డి, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రథయాత్ర చేపట్టడం అభినందనీయం

**సూర్యాపేట టౌన్ జనవరి 20 మనం న్యూస్:** శ్రీరామ నామాన్ని అందరికీ చేర్చాలనే ఉద్దేశ్యంతో ఇస్కాన్ వారు రథయాత్ర చేపట్టడం అభినందనీయమని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్, 13వ వార్డు కౌన్సిలర్ వట్టె రేణుకాజానయ్య యాదవ్‌లు అన్నారు. ఇస్కాన్ వారు రథయాత్రను రాష్ట్ర వ్యాప్తంగా గత 45 రోజులనుండి చేపడుతున్న నేపథ్యంలో శుక్రవారం 13వ వార్డు బాషానాయక్ తండా(జనన్న నగర్)లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్దకు చేరుకున్నారు. ఈ రథయాత్రలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిసిఎంఎస్ చైర్మన్ మాట్లాడుతూ..... శ్రీరామ నామ జపంతో ఎంతో కోలాహలంగా కీర్తనలతో, సంప్రదాయ నృత్యాలు చేసుకుంటు స్వామివారి రథయాత్రను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. శ్రీ రాముని కృపకటాక్షాలు అందరిపై ఉండాలని కోరారు. ఆంజ నేయ స్వామి దేవాలయం నుండి పెద్దమ్మతల్లి దేవాలయం



వరకు ఘనంగా మహిళలు చేపట్టిన కోలాటం, ఆరాధన కీర్తనలు ఎంతో భక్తి భావాన్ని కలిగించాయి. ఈ కార్యక్రమంలో బానోతు జాను, పెద్దబోయిన జానకి, రాములు, ఇస్కాన్ అధ్యక్షుడు మహాశృంగదాస, సొసైటి సభ్యులు, భక్తులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్‌స్కూల్ టీచర్ల బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలి



**నడిగూడెం, జనవరి 20 (మనం న్యూస్):** మోడల్ స్కూల్ టీచర్ల బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్ వెంటనే విడుదుల చేయాలని కరివిరాల మోడల్‌స్కూల్‌లో తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్స్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈసందర్బంగా టీఎస్ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పులిపాటి క్రాంతికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లోకల్‌బాడి, ప్రభుత్వ టీచర్ల బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్ విడుదలకు చర్యలు చేపడుతున్నట్లుగానే మోడల్ స్కూల్స్ టీచర్ల బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్ కూడా విడుదల చేయాలి. గత 10 సంవత్సరాలుగా ఒకే చోట టీచర్లు బదిలీలు చేపట్టడం వల్ల టీచర్లు కొత్త ప్రాంతంలో మరింత ఉత్సాహంతో పనిచేస్తారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు షరీఫ్, జానీ, వీరబాబు, రామకృష్ణ, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, లింగరాజు, సంపత్, సుబాషిణి, జ్యోతి, బాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అఖిలబాతర బంజారా కుంభవేళ యాత్ర జయప్రదం చేయండి



**తిరుమలగిరి, జనవరి20(మనం న్యూస్):** మహారాష్ట్రంలోని తానేరు తాలూకా జల్లావ్ జిల్లా గోద్రి తండాలో ఈనెల 25 నుండి 30వరకు జరగనున్న బంజారా కుంభమేళా యాత్రను విజయవంతం చేయాలని అఖిల భారత బంజారా సంఘం మండల కోఆర్డినేటర్ ధరావత్ సంతోష్‌నాయక్ కోరారు. శుక్రవారం మండలంలోని నెల్లిబండి తండా, రామునిబండ, ఈదులపర్రే తండాలతో పాటు అన్ని తండాలల్లో కరత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ తుల్జా భవాణి మేర మాయాడి పౌరా దేవి దేవతల గిరిజన ఆరాధ్యదేవి దేవతలకు నిర్వహించే కుంభమేళాకు సద్గురు సేవాలాల్ మహారాజ్ సంతు సాధువులు పాల్గొంటారని కుంభహేళకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రల నుండి యాత్రాకు రానున్నారని తెలిపారు. బంజారాకు కుంభమేళా జయప్రదం చేయదానికి తండాల నుండి వెళ్లాలని కోరారు.

# విద్యార్థులకు పలకల పంపిణి



**తుంగతుర్తి, జనవరి20(మనం న్యూస్):** రాష్ట్ర పీఆర్‌టీయూ అధ్యక్షుడు పింగలి శ్రీపాల్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా తుంగతుర్తి మండలం వెలుగుపల్లి గ్రామంలోని ప్రాధమిక పాఠశాల యందు విద్యార్థిని విద్యార్థులకు పలకలు పంపిణి చేసి కేక్‌కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, పీఆర్‌టీయూ రాష్ట్ర జనరల్ సెక్రటరీ కమలాకర్‌రావు, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, యాదాద్రి సూర్యాపేట జిల్లా పీఆర్‌టీయూ అధ్యక్ష, కార్యదర్శులు రామోహన్‌రావు, దర్మారపు వెంకటయ్య, చంద్రశేఖర్, రామలింగారెడ్డి, ఎంఈవో బోయిన లింగయ్య, పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు ఎర్ర హరికిషన్, చంద్రశేఖర్, రవీందర్, మధు, ఖాజా, రవీందర్, సత్యనారాయణ, సురేందర్‌రెడ్డి, మల్లెపాక రాములు, జలేందర్, సోమేష్, కమలాకర్, యాదగిరి, ప్రసాద్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నిత్యవసర సరుకుల అందజేత

**ఆత్మకూర్(ఎం), జనవరి 20(మనం న్యూస్) :** అనారోగ్యంతో బాధపడుతున్న ఆటో కార్మికుడు ఉగ్గె బిక్షపతికి సరస్వతి విద్యాలయం పాఠశాల కరస్పాండెంట్ తొర్ర విష్ణు సహకారంతో శుక్రవారం నిత్యవసర వస్తువులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ కె ఐలయ్య, ఉపాధ్యాయులు యాసీన్, విష్ణు మరియు లలిత, సంతోష్, సంధ్య, మాధవి తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ జన్మదిన వేడుకలు

**జాజిరెడ్డిగూడెం, జనవరి20(మనం న్యూస్):** తెలంగాణ విద్యార్ది ఉద్యమ నాయకుడు జాజిరెడ్డిగూడెం జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా బీఆర్ఎస్ కార్యకర్తలు భారీ కేక్‌కట్ చేసి అన్నదానం నిర్వహించారు. ఆనంతరం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ నివాసంలో కేక్‌కట్ చేసి శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, మెరిశెట్టి ఉపేందర్, సర్పంచ్‌లు బైరబోయిన సునితరామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్, చిల్లంచర్ల విద్యాసాగర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలిః ధనమ్మ

**వలిగొండ, జనవరి 20(మనం న్యూస్) :** గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారాన్ని తప్పకుండా తీసుకోవాలని ఐసిడిఎస్ రామన్నపేట సెక్టార్ సూపర్‌వైజర్ గోదా ధనమ్మ అన్నారు. వలిగొండ మండలం దాసిరెడ్డిగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం మహాసభ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంధర్బంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీగా ఉన్నపుడు క్రమం తప్పకుండా 2ఇంజక్షన్‌లు తీసుకోవాలని, అదేవిధంగా ప్రతి గర్భిణీ ఐరన్, కాల్షియం మాత్రలను వేసుకోవాలని ఆమె సూచించారు. అలాగే గర్భిణీలు, బాలింతలు అనుబంధ పోషకాహారాన్ని తీసుకోవాలని అన్నారు. పిల్లల గ్రోత్ కార్డులను తల్లులకు వివరించారు. 6నెలలు నిండిన పిల్లలకు తల్లిపాలు మాత్రమే త్రాగించాలని సూపర్‌వైజర్ కోరారు. అదేవిధంగా నార్మల్ డెలివరీ కోసం గర్భవతులు చిన్నచిన్న వ్యాయామాలు చేయాలని అన్నారు. ఈ సంధర్బంగా 6నెలల పిల్లలకు అన్నప్రాసన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో



అంగన్‌వాడీ టీచర్ రాపోలు సునితా, వివో హేమలత, తల్లులు ప్రసన్న, అండాలు రమాదేవి, నీరజ, మహేశ్వరి, పద్మ, సంతోష, ఆయా పుష్పమ్మ పాల్గొన్నారు.

# ఉదిత వోకేషనల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ వారి ఆధ్వర్యంలో వర్క్‌షాప్ ట్రైనింగ్

**భువనగిరి, జనవరి 20(మనం న్యూస్) :** ఉదిత కంప్యూటర్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ వారి ఆధ్వర్యంలో 45రోజులు కంప్యూటర్, రిటైల్ సేల్స్, లైఫ్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్, జాబ్స్ స్పేసిపిక్ స్కిల్స్‌లలో ఉచిత శిక్షణ పొందిన యువతులకు బోడుప్పల్ వద్ద ఉన్న డిమార్ట్‌లో రిటైల్ సేల్స్ మరియు బిల్ కౌంటర్, స్టోర్ మేనేజ్మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్, కస్టమర్ రిలేషన్స్ వంటి ఇతర అంశాల మీద అవగాహన కార్యక్రమం మరియు ఆన్ జాబ్ ట్రైనింగ్ మీద వర్క్‌షాప్ నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ పూర్తి అయిన తరువాత ఇంటర్వ్యూ నిర్వహించి 14వేల రూపాయల నుండి 20వేల రూపాయల జీతంతో భువనగిరి, ఘట్కేసర్, బోడుప్పల్, నాగోల్, ఎల్‌బి నగర్, హప్సిగుడ పలు ప్రాంతాల్లో ఉన్న రిటైల్ స్టోర్స్‌ల్లో, మాల్స్, పెద్ద పెద్ద సూపర్ మార్కెట్‌లలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఉదిత కంప్యూటర్ ట్రైనింగ్



ఇన్స్టిట్యూట్ సెంటర్ మేనేజర్ బుషపాక రామకృష్ణ తెలిపారు. అలాగే ఇంటర్ మరియు ఆపైన చదివిన యువతి యువకులు ఎవరైనా ఉద్యోగాలు కావాలంటే ఉదిత ఇన్స్టిట్యూట్‌ను సంప్రదించాలని సంస్థ డైరెక్టర్ పాశం అలివేలు జనార్థన్ తెలిపారు. సంప్రదించాల్సిన ఫోన్‌నెంబర్లు 7013210945, 7702685860

# బీటీ రోడ్డును వెంటనే మంజూరు చేయాలి



**వలిగొండ, జనవరి 20(మనం న్యూస్) :** వలిగొండ మండల కేంద్రం నుండి సుంకిశాల, పిలిగిల్ల, కాటేపల్లి వరకు బీటీ రోడ్డు మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య అన్నారు. మండల కేంద్రం నుండి ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయ భ్రాంతులకు గురవుతున్నారు. బీటీరోడ్డు గుంతల మయమై నిత్యం ప్రమాదాలకు ప్రజలు గురవుతున్నారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. రాత్రి వేళలలోనే కాదు పగటి వేళలలో కూడా ప్రయాణం చేయలేని పరిస్థితిలో విద్యార్థులు, రైతులు, ప్రయాణికులు ఇబ్బందులు గురవుతున్నారు. ప్రభుత్వం, అధికారులు ఇకనైనా కళ్లు తెరచి వెంటనే వలిగొండ మండల కేంద్రం నుండి బీటీ రోడ్డు వేసి ప్రాణాలను కాపాడాలని అన్నారు.



# బీజేవైఎం ఆధ్వర్యంలో రాస్తారోకో

**ఆత్మకూర్(ఎం), జనవరి 20(మనం న్యూస్) :** మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రంలోని 18లక్షలకు పైగా విద్యార్థుల స్కాలర్‌షిప్పులు, ఫీజురియంబర్స్‌మెంట్ విడుదలను డిమాండ్ చేస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు పొన్నగాని రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత విద్యని వ్యాపారం చేసి ప్రభుత్వ కాలేజీల్లో చదివే నిరుపేదలకు విద్యను దూరం చేస్తూ బార్లను దగ్గర చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న సీఎం కేసిఆర్ విద్యార్థులకు వెంటనే స్కాలర్‌షిప్‌లు, ఫీజ్‌రియంబర్స్‌మెంట్‌లు విడుదల చేయాలని, లేకుంటే ప్రగతిభవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి, పార్టీ శ్రేణులు మజ్జిగ నరేష్, కందుల సంతోష్, లోడి మణికాంత్, ఏపూరి మల్లేష్, లోడి రాజు, మచ్చగిరి, పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమం ఇతర రాష్ట్రాలకు ఆదర్శం: విశాఖపట్నం వాసులు

**కోదాడ, జనవరి 20, మనం న్యూస్:** కేసిఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కంటి వెలుగు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా ఉందని ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంకు చెందిన కల్లెంపూడి ద్వారకనాథ్,విజయలక్ష్మి దంపతులు తెలిపారు.కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని కోమరబండ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొని కంటి వెలుగు పరిక్షలు చేయించుకున్నారు.75సంవత్సరాలు వయస్సు ఉన్న ద్వారకనాథ్ గత 10 సంవత్సరాలలో ఎప్పుడు కంటి పరిక్షలు చేయించుకోలేదని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు సందర్భంగా కంటి వెలుగు పరిక్షలు చేయించుకోవడంతో ఎడమ కన్ను సరిగా కనిపించడంలేదని డాక్టర్ గుర్తించి సరిఅయిన మందులు ఇచ్చి సూచనలు ఇచ్చారని తెలిపారు.ఇప్పటికే రెండుసార్లు కంటి ఆపరేషన్‌లు చేయించుకున్న కల్లెంపూడి విజయలక్ష్మి కంటివెలుగు డాక్టర్ సూచనల మేరకు మందులు తీసుకున్నారు.కంటివెలుగు లాంటి మంచి కార్యక్రమంలో మాకు అవకావం కల్పించిన ఒదుకు తెలంగాణ ముఖ్యమంత్రి



కేసిఆర్‌కు,ఆరోగ్య శాఖ మంత్రి హ రీష్‌రావుకు,స్థానిక శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్‌లకు ద్వారకానాథ్ దంపతులు ప్రత్యేక ధన్యవాదాములు తెలిపారు.స్థానిక కంటి వెలుగు పోగ్రాంని సక్సెస్ చేసినందుకు స్థానిక కౌన్సిలర్ మామిడి పద్మావతిని బస్తి దావఖానా డాక్టర్ జోస్నాను సన్మానించారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు మామిడి రామారావు,ఏఎన్ఎం నీరజ,వార్డు ఇంచార్జి జానిమియా,గ్రామ నాయకులు చలిగంటి నర్సయ్య, సంపెట రామయ్య,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భూస్థాపితం చేయాలి:
## భాజపా జిల్లా మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ పాష

**చింతపల్లి జనవరి 20(మనం న్యూస్):** వచ్చే ఎన్నికల్లో ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన బీఆర్ఎస్‌ను భూస్థాపితం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భాజపా జిల్లా మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ పాష అన్నారు.భాజపా జిల్లాధ్యక్షుడు కంకణాల శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి బాబా ఆదేశాల మేరకు చింతపల్లి మండల కేంద్రంలో శుక్రవారం విలేకర్ల సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశ ప్రధాని నరేంద్రమోదీ మైనార్టీ వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉండి సంక్షేమ పథకాలు అర్హులందరికి అందజేయడానికి వారు కృషి ఆమోఘమన్నారు. తొమ్మిది ఏళ్ల సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయంలో అవినీతి అక్రమార్కులకుపాల్పడి, ప్రజా దనాన్ని దుర్వినియోగం చేయడం జరిగిందన్నారు. బహిరంగ సభల పేరుతో ఇష్టారాజ్యంగా ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలు నిత్యం సంతోషంగా ఉన్నారన్నారు. సాహోసోపితమైన త్రిబుల్ తలాక్ బిల్లు తీసుకవచ్చి మహిళల భద్రతకు కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల పార్టీ అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్, భాజపా శక్తి కేంద్ర ఇన్‌ఛార్జిలు



కుర్మపల్లి సర్పంచ్ బొడ్డుపల్లి శ్రీనివాస్, పోలేపల్లి గ్రామ సర్పంచ్ కాసోజు బ్రహ్మాచారి, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపిడి అనిల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గాధరి జంగయ్య, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బాల్ జంగయ్యగౌడ్, మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు జహంగీర్, బీజేవైఎం అసెంబ్లీ కో-కన్వీనర్ గొడ్డటి మధు, మండల ఉపాధ్యక్షుడు కుంచరాపు క్రాంతి రెడ్డి(అభినందన్ రెడ్డి), ఎస్సీ మోర్చా మండలాధ్యక్షుడు ఏర్పుల యాదగిరి, బీజేవైఎమండలాధ్యక్షుడు వనం శేషు కుమార్, ప్రధాన కార్యదర్శి రెడ్డగోని శివ, స్థానిక బూతు అధ్యక్షుడు మోర వెంకటరమణ, రాపర్తి సతీష్, కుందేళ్ల శ్రీశైలం, యాచారం అంజి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యాలకు ప్రతీక గట్టుపీర్ల దర్గా
## ...8వ వార్షికోత్సవ ఉర్సు ఉత్సవాలకు ముస్తాబు చేసిన నిర్వహకులు

**చింతపల్లి జనవరి 20(మనం న్యూస్):** మతసమరస్యాలకు ప్రతీకగా....సర్వమతాలకు సమ్మేళనంగా రుపొదిద్దుకుంటున్న గట్టుపీర్ల దర్గా. నల్గొండ జిల్లా చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ గ్రామశివారుల్లోని గట్టుపీర్ల దర్గాలో ఈ నెల 21 నుంచి 23 వరకు అంగ-రంగ వైభవంగా నిర్వహించడానికి కమిటీ నిర్వహకులు తగిన ఏర్పాట్లుపూర్తి చేశారు. ప్రధానంగా ఈ దర్గా పూర్వం 200 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేశారని గ్రామస్థులు తెలిపారు.దర్గా ఉర్సు ఉత్సవాల్లో భక్తులు మనస్సులో ఏ కోరికతో మొక్కులు చెల్లించుకోని ప్రార్ధనలు నిర్వహిస్తే వెంటనే వారి కోర్కిలు తీరుస్తాయని ప్రగాఢ విశ్వాసం ఉంది. పది సంవత్సరాల నుంచి పోలేపల్లిరాంనగర్ గ్రామానికి చెందిన పడకంటి జంగయ్య, గొడుకొండ్ల గ్రామానికి చెందిన ముజవర్ నిరంజన్‌లచే ఉర్సు ఉత్సవాలు నిర్వహించనున్నారు.

**.....కార్యక్రమాల వివరాలు ఇవే...**

...21న చింతపల్లి మండలం పోలేపల్లిరాంనగర్ గ్రామం నుంచి గంధం(సంథల్) ఓంటెపై భక్తజన సందోహముతో ఊరేగింపుగా



దర్గా వద్దకు వెళ్లి మొక్కులు చెల్లిస్తారు. 22న గట్టుపీర్ల దర్గా ఉర్సు ఉత్సవాల్లో భాగంగా విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. 23న దర్గాలో భక్తులు చిరాకులు(దీపారాధనలు) ప్రత్యేక ప్రార్ధనలు జరుపుతారు

# ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలంటూ రాస్తారోకో

**గుండాల, జనవరి 20(మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలోని 18లక్షల మంది విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు మరియు ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని కోరుతూ బిజేవైఎం ఆధ్వర్యంలో



శుక్రవారం మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం మండల అధ్యక్షుడు మచ్చ దివాకర్‌రెడ్డి, ఆలేరు అసెంబ్లీ కోకన్వీనర్ పింగిలి విజయ్, సురేష్, రమేష్, చంద్రశేఖర్, నవీన్, శంకర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి
## - అదనపు కలెక్టర్ దీపక్ తివారీ

**భువనగిరి, జనవరి 20(మనం న్యూస్) :** జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ హెచ్ఎండిఏ మండలాలు అయినటువంటి భువనగిరి, బీబీనగర్, బొమ్మలరామారం, చౌటుప్పల్, పోచంపల్లి తహశీల్దార్‌లతో సమావేశమై



చెరువుల సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రాథమికంగా నోటిఫై అయి, నోటిఫికేషన్ కోసం పెండింగ్‌లో ఉన్న చెరువులపై సమీక్షించడం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టరేట్ సూపరింటెంట్ నాగలక్ష్మి, తహశీల్దార్ వెంకట్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, కేవిఎన్ చారి, మమత, నీటి పారుదల శాఖ ఏఈలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

# మురుగు కాలువల నిర్వాహణలో మున్సిపల్ అధికారుల వైఫల్యం

**కోదాడ, జనవరి 20 మనం న్యూస్:** స్థానిక 21వ వార్డు మున్సిపల్ పరిధిలోని మ ు ర ు గ ు కాల్వల నిర్వాహణలో మున్సిపల్ అధికారులు,సిబ్బంది ని ర్లక్ష్యంవహించటంతో పాటు శుభ్రపరుచటలో వైఫల్యం చెందుతున్నారని పర్యావరణ పరిరక్షణ ఉద్యమకారులు



కొల్లు లక్ష్మినారాయణ అన్నారు.శుక్రవారం 21వ వార్డులోని తన ఇంటి వద్ద మురుగు కాల్వలను శుభ్రం చేసినారు కాని సక్రమంగా చేయని సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో మురుగు కాల్వలను శుభ్రం చేసేందుకు సిబ్బంది 3నుండి4 నెలల పాటు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేసారు.స్థానిక కౌన్సిలర్‌ని ప్రశ్నించగా సిబ్బంది తక్కువగా ఉన్నారని సమాధానం చెబుతున్నారు.మున్సిపల్ అధికారులు ఇంటి పన్నులు వసూలు చేయటంలో ఉన్న శ్రద్ద అధికారులు బాధ్యతలో లేదని అన్నారు.

# గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహారం అందించాలి:
## కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి

**చింతపల్లి జనవరి 20(మనం న్యూస్):** గర్భిణీ, బాలింతలకు సక్రమంగా పౌష్టికాహారం అందించాలని నల్గొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాడింగ్ కమిటీ ఛైర్మన్, చింతపల్లి జడ్పీటీసీ సభ్యురాలు కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా పరిషత్ కార్యాలయంలో ఐదవ స్థాయి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సమీక్షా నిర్వహించారు. ఈ




సందర్భంగా ఆమె మాట్లాడుతూ....బాల్య వివాహాలు పూర్తి స్థాయిలో నియంత్రించేందకు ఐసీడీఎస్ అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ బండా నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, జడ్పీటీసీలు, సీడీపీవో, పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు డిజిటల్ వేయింగ్ మిషన్లు అందజేత

**పెద్దవంగర, జనవరి 20 (మనం న్యూస్) :** తల్లి పిల్లల ఆరోగ్యమే లక్ష్యంగా అంగన్వాడి సెంటర్లకు నూతన వేయింగ్ మిషన్లను అందించారు, శుక్రవారం రోజున మండలంలోని చిన్నవంగర గ్రామంలో సర్పంచ్ జలగం లక్ష్మి,పోచంపల్లి గ్రామంలో సుధగాని యాదలక్ష్మి చేతుల మీదుగా అంగన్వాడి సెంటర్లకు నూతన వేయింగ్ మిషన్లను అందించారు, గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లల ఆరోగ్యరీత్యా ఆహారం పట్ల శ్రద్ధతో వేయింగ్ మిషన్ లను అందించడం ఎంతో గర్వకారణమని సర్పంచులు అన్నారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శేఖర్, నాయకులు జలగం శేఖర్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాతనాటి ప్రతాపరెడ్డి,అంగన్వాడి సూపర్వైజర్ కవిత రెడ్డి, జలగం సునీత, పంచాయతీ కార్యదర్శులు గీత, భరత్, అంగన్వాడి టీచర్లు నీలవేణి, రేణుక, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు